క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కేసముద్రం : మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు హిందీ సబ్జెక్ట్ బోధించేందుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న మోడల్ స్కూల్‌లో ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

దాడి హేయమైన చర్య



తొర్రూరు : న్యాయవాదులపై దాడులు హేయమైన చర్య అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్వకొలను ప్రవీణ్‌రాజు అన్నారు. జనగామలో న్యాయవాదులపై దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఘనపురం రామకృష్ణ, సైదులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మంగళవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంగోత్ శ్రీకాంత్, శ్రీను, జీవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



భద్రమ్మ(ఫైల్)

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ స్నేహ నగర్ కాలనీకి చెందిన శతాధిక వృద్ధురాలు జిలకర భద్రమ్మ (102) మంగళవారం మృతిచెందింది. భద్రమ్మకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, మనవళ్లు, మనవరాళ్లు, మునిమనవాళ్లతో కలిపి 49 మంది ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

గార్ల : మండలంలోని సూర్యాతండాకు చెందిన బానోత్ రమేశ్(34) ఈనెల 3వ తేదీన పొలంలో అరక దున్నేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం అతని భార్య అన్నం తీసుకొని పొలం వద్దకు వెళ్లగా రమేశ్ అప్పటికే గడ్డిమందు తాగి వాంతులు చేసుకుంటున్నాడు. ఏమైంది అని భార్య అడగగా తనకు బతకాలని లేదని, అందుకే పురుగుల మందు తాగానని చెప్పాడు. వెంటనే సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించి చికిత్స అందిస్తుండగా మంగళవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపారు.

కేరళ వరద బాధితులను ఆదుకుందాం

నెహ్రూసెంటర్ / మహబూబాబాద్ అర్బన్/ గార్ల : కేరళ వరద బాధితులకు ప్రతీ ఒక్కరు సాయం చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల సాయి కుమార్, నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

'ముత్యాలమ్మ తల్లి' ఊరేగింపు



మహబూబాబాద్ రూరల్ : మానుకోటలోని హనుమంతరావునగర్ కాలనీలో ప్రతిష్ఠించనున్న శ్రీముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఊరేగించారు. ఈ మేరకు ధర్మ జాగరణ సమితి బాధ్యులు శ్రీముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని బహూకరించారు. కాలనీ వాసులు వేమునూరి సర్వయ్య, మాదాసు రాజు, తవటం రాము, తప్పెట్ల యాకయ్య, కత్తుల రేణుక, శాగంటి భాగ్యమ్మ, తవటం రాజకుమార్, తప్పెట్ల యుగేందర్, మాదాసు మని, కత్తుల చింటు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

పెద్దవంగర / నెల్లికుదురు: మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. రేపు(గురువారం) సఫాయి బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వేణుమాధవ్‌కు, నెల్లికుదురులో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వారు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, చంద్రారెడ్డి, వీరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

దంతాలపల్లి: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీదేవి, ఉపాధ్యాయులు



మరిపెడ ప్రభుత్వ పాఠశాలలో..



తొర్రూరులో..



జయశంకర్ ఆశయాలను నెరవేర్చాలి

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నెరవేర్చాలని వక్తలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో మంగళవారం జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అధికారులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, స్పెషలాఫీసర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కళాశాల అధ్యాపకులు



నర్సింహులపేట జీపీలో..



మహబూబాబాద్‌లో..



తొర్రూరు రూరల్: మంగ్యా తండాలో ..



చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ..



దోర్నకల్: తహసీల్దార్ కార్యాలయంలో..



పెద్దవంగర: నివాళులర్పిస్తున్న సురేష్

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

నర్సింహులపేట : స్థానిక ప్రజలు సైబర్ మోసాలను గ్రహించాలని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు పోలీస్ అధికారులమంటూ ఇతర రాష్ట్ర పోలీసుల ఫొటోలతో సీబీఐ, క్రైం బ్రాంచ్ అధికారులమంటూ ఫోన్ చేసి డ్రగ్స్ కేసు లేదా రేప్ కేసులో పట్టుబడ్డాడని రకరకాలుగా బెదిరిస్తు డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటువంటి ఫోన్‌కాల్స్ సైబర్ నేరగాళ్లు చేస్తారని తొందరపడి ఎవరు స్పందించవద్దన్నారు. ఇబ్బందులు ఎదురైతే 1930 లేదా డయల్–100కు సమాచారం ఇవ్వాలన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

కురవి /నెహ్రూసెంటర్ : ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక ఉద్యమ నేత గుగులోత్ కిషన్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. మంగళవారం ప్రజాయుద్ధ నౌక వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కురవి గుడి సెంటర్ వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, మల్లయ్య, ఉపేందర్, మంగీలాల్, శ్రీను, శ్రీనివాస్, లాల, రోశయ్య పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో..

మహబూబాబాద్ రూరల్ : ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ వెంకట్ నాయక్, లింగాల వీరభద్రం గౌడ్, ముంజాల రాజేందర్ గౌడ్, తేజావత్ శంకర్ నాయక్, మేకల శివయాదవ్, కొత్త యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.



కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

తొర్రూరు/ కేసముద్రం: పంచాయతీ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. డివిజన్ కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రవి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ సిబ్బందికి వేతనాలు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. గత ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎస్‌టీఓలో చెక్కులు వేసినా నేటికి విడుదల కాలేదన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు జాటోత్ మంగీలాల్, కనకలక్ష్మి, టేకుల శ్రీను, కొమ్ము భాస్కర్, యాకయ్య, శ్రావణ్, యాకమ్మ, పద్మ, ప్రశాంత్, పొద్య భీకు, గుండాల సోమనర్సయ్య, నాయకులు ఉన్నారు.

'స్వచ్ఛదనం'లో భాగస్వాములవ్వాలి



పెద్దవంగర : మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



చిన్నగూడూరు: జయ్యారంలో..

పెద్దవంగర : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని చిన్నవంగరలో చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి జూకంటి గీత, వీఏవీ జ్యోతి, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

కురవి : స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో వైద్యులతోపాటు సిబ్బంది పిచ్చిమొక్కలు తొలగించారు. డాక్టర్ విరాజిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సందర్శన

మహబూబాబాద్ : మానుకోట శివారులోని కంబాల చెరువు, రాబంద్రు చెరువు, బంధం చెరువును మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ టీపీఓ సాయిరాం, ఇరిగేషన్ ఏఈ శ్రావణి మాట్లాడారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెరువులను సందర్శించి పరిశీలించామన్నారు. టీపీఎస్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా వీధి కుక్కల సర్వే చేయడం జరుగుతుందని జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెండు ఏబీసీ సెంటర్లు ఉండగా బిల్లులు సక్రమంగా రాక వాటి నిర్వాహణ కష్టంగా మారిందని, బిల్లులు విడుదల చేయించి సక్రమంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

దంతాలపల్లి : స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా మండలంలోని కుమ్మరికుంట్ల, గున్నెపల్లి, తూర్పుతండా గ్రామ పంచాయతీల్లోని నీటి ట్యాంకులను మండల ప్రత్యేక అధికారి వీరన్న శుభ్రం చేయించారు. ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాషా, ఆయా జీపీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా రెండో రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు, జీపీ సిబ్బంది మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి ట్యాంక్‌లను శుభ్రం చేశారు. మంగళవారం మండలంలోని విస్సంపల్లి, ఉగ్గంపల్లి, గుండరాజుపల్లి, పగిడిపల్లి, మేగ్యాతండా, జయ్యారం గ్రామాల్లో మిషన్ భగీరథ, మినీనీటి ట్యాంక్‌లను శుభ్రం చేసి రంగులు వేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ వరలక్ష్మి, ఎంపీడీఓ రామారావు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

మరిపెడ రూరల్ : స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు మంగళవారం తాగునీటి ట్యాంకులను శుభ్రం చేశారు. అబ్బాయిపాలెంలో ఎంపీడీఓ పి.విజయ అవగాహన ర్యాలీలో పాల్గొని పలు కార్యక్రమాలను నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్ సైదులు, ఎంపీఓ సోంలాల్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి

తొర్రూరు రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజన తండాలు, హరిజన కాలనీలు, వాడ, వాడన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేసినట్లు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. వెంకటాపురం హరిజన కాలనీలో జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం లింగన్నగౌడ్, బొలగాని శ్రీనివాస్, నాయకులు గుండాల యాదయ్య, రాంబాబు, సుధాకర్, రంజిత్ పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



కొత్తగూడ : సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రమీళాదేవి సూచించారు. మంగళవారం పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు సరైన వైద్యం అందించాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీహెచ్‌ఈ గీత, పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్ ఉన్నారు.

పాకాల ఏటి వద్ద బీజేపీ నాయకుల ధర్నా

గార్ల : ప్రభుత్వాలు మారిన రాంపురం, మద్దివంచ పంచాయతీ గ్రామాల తలరాతలు మారడం లేదని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్.విమల్‌కుమార్ జైన్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం పాకాల ఏటి చెక్‌డ్యాం వద్ద ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి.నాగమణి, శ్రీనివాస్, జంపాల శ్రీను, జి.దేవా, ఎస్ నాగేంద్రబాబు, హరినాయక్, వీర్యానాయక్, రాము, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని సీపీఐ ఆందోళన

మహబూబాబాద్ రూరల్ : ముడుపుగల్ గ్రామానికి ప్రధాన రోడ్డును నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి తండ సందీప్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో కంకరతేలిన, బురద రోడ్డుపై మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ కామ్రేడ్ తండ రామచంద్రు స్తూపం నుంచి శనిగపురం ప్రధాన రహదారిపై ఉన్న చర్చి వరకు రోడ్డును నిర్మించాలన్నారు.

పోస్టులు భర్తీ చేయాలి

నెల్లికుదురు : మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంటు ఉద్యోగాలను భర్తీ చేయాలని తెలంగాణ నిరుద్యోగుల మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లే రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజావాణి, డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పారా మెడికల్ బోర్డు సెక్రటరీకి మంగళవారం వినతి పత్రం అందించారు.

చెట్టును తొలగించిన పోలీసులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామానికి వెళ్లే దారిలో దూదియా తండా సమీపంలో చెట్టు విరిగి పడిపోగా మంగళవారం రూరల్ ఎస్సై వి.దీపికారెడ్డి, సిబ్బంది రవాణాకు అంతరాయం కలగకుండా రోడ్డుమీద నుంచి తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

'సుష్మాస్వరాజ్ కృషిని మరవబోదు'

తొర్రూరు : ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరేలా పార్లమెంట్‌లో పోరాడిన సుష్మాస్వరాజ్‌ను తెలంగాణ సమాజం మరువబోదని బీజేపీ జిల్లా కార్యదర్శి, కౌన్సిలర్ కొలుపుల శంకర్ అన్నారు. మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం ఎదుట నిర్వహించారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



కేసముద్రం: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కేసముద్రం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో 17మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట నిర్మించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కార్యదర్శి లక్ష్మీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

నెల్లికుదురు : సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలిపారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మంగళవారం స్థానిక అధికారులతో కలసి ఎమ్మెల్యే మొక్కలు నాటి అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కోతులు, కుక్కలు, దొంగల బెడదలేని ఆయిల్‌పామ్ పంటలు సాగు చేయాలని రైతులను కోరారు. మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ బాలరాజు, ఎస్సై చిన్న రమేష్ బాబు పాల్గొన్నారు.

అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వినతి

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మ కాలనీ, గుగ్గిళ్ల ఎల్లమ్మనగర్, లూయీ బ్రెయిలీ కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు మంగళవారం ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 2014లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో పేదలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. కాలనీ వాసులకు విద్యుత్ స్తంభాలు, మీటర్లు ఇచ్చి గృహజ్యోతి వర్తింపజేయాలని, రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సరఫరా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రజియా, నాయకులు పాల్గొన్నారు.

పోడు హక్కు పత్రాలు ఇప్పించండి



ఆందోళన చేస్తున్న గిరిజన రైతులు

గూడూరు : మండలంలోని వెంగంపేట పరిధిలో సాగుచేస్తున్న పోడు భూములకు మంజూరైన హక్కు పత్రాలు ఇప్పించాలని కోరుతూ అర్హులైన గిరిజన రైతులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు గుగులోత్ రాజు, జర్పుల బిక్కు, గుగులోత్ కమలమ్మ, పాల్యా కొండయ్య, కిషన్‌తో పాటు మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత ప్రభుత్వం అర్హులైన పోడు రైతులకు ఆర్‌ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు మంజూరు చేసింది. అందులో 184 మంది రైతులకు హక్కు పత్రాలు రాగా, 144 మందికి అందజేశారు. మిగతా 40 మంది హక్కు పత్రాలు కలెక్టర్ కార్యాలయం నుంచి రాలేదు. త్వరలో వస్తాయని, రాగానే ఇస్తామని చెప్పి పంపించారు. అనంతరం గూడూరు ఎంపీడీఓను అడిగితే కలెక్టరేట్‌లో ఉన్నాయంటూ.. కలెక్టర్ కార్యాలయంలో గూడూరుకు పంపించామంటూ తిప్పుతున్నారని, అసలు తమ హక్కుపత్రాల జాడెక్కడ ఉందో మీరైనా తెలపండి అంటూ కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని కోరారు. అలాగే జిల్లాలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని ఎస్‌టీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ కోరారు.

మత్తుపదార్థాలు విక్రయిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న టౌన్ సీఐ దేవేందర్

మహబూబాబాద్ రూరల్ : నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ స్క్వాడ్ బృందంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు పార్శిల్ ఆఫీసులు, కిరాణా షాపులు, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, అనుమానిత ఇళ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి మంగళవారం పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

బెల్లం నిల్వలపై దాడులు

నెల్లికుదురు : మండలంలోని జామతండాలో నల్లబెల్లం నిల్వలపై మంగళవారం పోలీసులు దాడి చేసి 5 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటిక సీజ్ చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

దోర్నకల్ : దోర్నకల్‌లోని ఓ కిరాణా షాపుపై ఎస్సై సంతోష్‌రావు, పోలీసులు దాడి చేసి గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గుట్కా ప్యాకెట్లను నిల్వ చేసి విక్రయిస్తున్నారనే సమాచారంతో నిర్మల్ కిరాణా దుకాణంపై దాడి చేసి రూ.12 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొత్తగూడ : మండలంలోని లబ్ధిదారులకు జెడ్పీటీసీ పుష్పలత మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

గార్ల : ఇందిరానగర్‌కు చెందిన బైక్ మెకానిక్ వల్లబుదాసు యుగంధర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు గార్ల బయ్యారం సీఐ బి.రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్ తమవంతుగా రూ.10,000 నగదుతో పాటు 50 కేజీల బియ్యం, సరుకులను అందజేశారు.

ఆర్థికసాయం

తొర్రూరు రూరల్ : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఉడుత రమేష్ ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి అయ్యప్ప భక్త మండలి తరపున రూ.12వేల నగదును అందించి మంగళవారం చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త మండలి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలు ఎవరైనా మరణించిన వారి కుటుంబాన్ని అయ్యప్ప భక్త మండలి ద్వారా ఆదుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.

కేసముద్రం : కేసముద్రంవిలేజ్‌కి చెందిన గంగారపు సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం కేసముద్రంవిలేజ్ గౌడ సంఘం అధ్యక్షుడు రడం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.15వేల సాయం అందజేశాడు.

కెనాల్ కట్టపై పనులు ప్రారంభం

దంతాలపల్లి : మండలంలోని ఎస్సారెస్పీ కట్టపై పనులు ప్రారంభించినట్లు డీఈ వినయ్ మంగళవారం తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

పెద్దవంగర : మండలంలోని ఉప్పరగూడెంలో లక్ష్మీ నరసింహ ఆస్పత్రి హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ రోగులకు పరీక్షలు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై. రమ, సుభాష్, కృష్ణవేణి, ప్రసన్న, రాజేష్, బాలవికాస ప్రతినిధులు సరిత, వెంకన్న, శ్యామ్, మేనక పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

గూడూరు : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యాన్ని ఇస్తాయని సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. మండలంలోని అయోధ్యపురం సెక్టార్ పరిధిలోని బొల్లెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

తల్లిపాలు శ్రేయస్కరం

మరిపెడ రూరల్ : శిశువుకు తల్లిపాలు శ్రేయస్కరమని తండధర్మారం ప్రత్యేక అధికారి ప్రవీణ్ అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో విజయ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బయ్యారం : గొల్ల, కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్‌ను ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ముసలయ్య, నాయకులు లింగయ్య, అరుణ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కేసముద్రం : మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన పసలాడి శ్రీనివాస్(48) కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో హమాలీగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన అతడు మంగళవారం మృతి చెందా డు. కాగా మృతిచెందిన తండ్రికి, కూతురు తలకొరివి పెట్టి అంత్యక్రియలను నిర్వహించింది.

తల్లికి తలకొరివి..

గూడూరు : మండలంలోని బొద్దుగొండకు చెందిన మోదుగు పద్మ (40) అనారోగ్యంతో మంగళవారం మృ తి చెందింది. ఆమెకు ఇద్దరు కూతుళ్లు ఉండగా, చిన్న కూతురు జ్యోతి తల్లికి తలకొరివి పెట్టింది.

చెరువును తలపిస్తున్న పాఠశాల

కురవి : మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం మంగళవారం కురిసిన వర్షపు నీటితో చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు నిలవడంతో పాఠశాల లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రానికి వరదనీరు బయటకు పోవడంతో బురదమయంగా మారింది. అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో నీరు నిల్వకుండా ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వైద్య సిబ్బందికి అవగాహన

నెల్లికుదురు : సంపూర్ణ సురక్ష కేంద్రం అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంపూర్ణ సురక్ష కేంద్రం జిల్లా మేనేజర్ రమేశ్ కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నందనా దేవి అధ్యక్షతన మంగళవారం వైద్యసిబ్బందికి అవగాహన కల్పించి, ఆయన మాట్లాడారు.